**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 24.10.2019

**బిజెపి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై వివక్ష వీడి విభజన హామీలు వెంటనే అమలు చేయాలి.**

విభజన హామీలు వెంటనే అమలు చేయాలని, కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర హెూం మంత్రికి వినతి పత్రం ఇచ్చిన నేపథ్యంలో బిజెపి మౌనం వీడి వాటి అమలుకు పూనుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్ర విభజన సందర్భంగా పార్లమెంటు ఇచ్చిన హామీలు, ఎన్నికల సందర్భంగా బిజెపి నాయకులు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ తరగతుల ప్రజలు గత ఐదు సంవత్సరాలలో వివిధ రూపాలలో పెద్దయెత్తున ఆందోళనలు చేశారు. రాష్ట్రాభివృద్ధికి వాటి అమలు అవసరమని ప్రజలు కోరుతున్నారు. 2019 ఎన్నికలలో కూడా పెద్దయెత్తున వీటిపై చర్చ జరిగింది.

కొత్తగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం కూడా వివిధ సందర్భాలలో వీటిని అమలు చేయమని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది. నిన్న కేంద్ర హెూంమంత్రిని కలిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక హెూదాతోపాటు రెవెన్యూ లోటుకు సంబంధించి 18,969.26 కోట్లు, పోలవరం ప్రాజెక్టు క్రింద ఖర్చు చేసిన దాంట్లో చెల్లించాల్సిన 5,073 కోట్లు, వెనుక బడిన జిల్లాలకు చెల్లించాల్సిన 1,050 కోట్లు, విద్య, వైద్య సంస్థల ఏర్పాటుకు, కడప స్టీల్‌ప్లాంట్, రామాయపట్నం పోర్టు ఏర్పాటుకు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు.

అయినా కేంద్ర ప్రభుత్వం వీటి అమలుపై స్పందించకుండా మౌనం వహిస్తున్నది. విభజన చట్టంలో హామీల అమలుకు చర్యలు తీసుకోకపోవడం గర్హనీయం. కేంద్ర ప్రభుత్వ ఈ వైఖరి రాష్ట్రం పట్ల వివక్ష పాటిస్తూ రాష్ట్రాభివృద్ధికి తీవ్ర అన్యాయం చేస్తున్నదని ప్రజలు భావిస్తున్నారు.

ఇది రాష్ట్ర పురోగాభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారింది. ఈ నేపథ్యంలో బిజెపి మౌనం వీడి అమలుకు తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

విభజన చట్టంలో హామీల అమలుకు కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే వారందరినీ కలుపుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి